అడల్ట్స్ ఓన్లీ కథ

# ఆనందరావు పెళ్ళి

ఆనందరావుకు పెళ్ళి చేసెయ్యాలని వాళ్ళమ్మకు తెగ ఉబలాటంగా వుంది.

మంచి ఉద్యోగం, అయిదంకెల జీతం, ఆకర్షణీయమైన రూపం, కోడె వయసు, నగరంలో ఒంటరి జీవితం అనే డెడ్లీ కాంబినేషన్ కొడుకును గాడి తప్పేట్టు చేస్తుందేమో నన్న భయం ఆవిడకు ఈమధ్యన ఎక్కువయింది.

ఆనందరావు ఉద్యోగం చేసేది బి.పి.ఒ కంపెనీలో. పని చేయాల్సింది రాత్రి షిఫ్ట్‌లో. అతడి అమ్మ, కొడుకు పెళ్ళి కోసం ఆరాటపడుతున్నట్టుగానే ఆనందరావు మనసూ తోడుకోసం తొందరపెడుతోంది.

అంచేత అమ్మ మాటలకు బుద్ధిగా తలవంచేడు. అయితే ఒక్కటే షరతు. అమ్మాయితో తను వ్యక్తిగతంగా మాట్లాడి, ఇద్దరి అభిప్రాయాలూ, అంచనాలు ఒకటే అయితేనే ఒప్పుకుంటానని చెప్పాడు. అతని తల్లి పరిమళ వెంటనే 'పిల్ల చూపుల' కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది.

ఆనందరావుకు అయిదంకెల జీతమేకాక వారంలో అయిదు రోజులే పనిదినాలవడం బోనస్. చూపులు కలిసే శుభ ముహూర్తాలు శని, ఆదివారాల్లోనే ఏర్పాటు చేయవలసి వుంటుందని మధ్యవర్తికి గట్టిగా చెప్పింది పరిమళ.

ఎందుకైనా మంచిదని 'వడ్డీల్రావు మ్యారేజి బ్యూరో'లో కూడా ఆనందరావు వివరాలు నమోదు చేసింది.


అదీ చాలదేమోనని ఇంటర్‌నెట్‌లో కూడా కొడుకు అర్హతలు, కోరికలు చిట్టాతోబాటు ఇటీవల తీయించుకున్న ఫోటో కూడా పెట్టింది.

ఏ క్షణాన పెళ్ళిచూపులకు వెళ్ళాల్సి వస్తుందో ఏమోనని ఆనందరావు వారం వారం బ్యూటీ పార్లర్‌కి వెళ్ళి అందానికి మెరుగులు దిద్దుకుని ఎదురు చూస్తున్నాడు తల్లి పిలుపుకోసం. ఎవరెడీగా వుండాలని రెండు జతల బట్టలు ఇతరత్రా సామగ్రీ చిన్న సూట్‌కేసులో సర్ది వుంచుకున్నాడు ఆనందరావు.

పరిమళ నిరీక్షణ ఫలించి మ్యారేజి బ్యూరో వారు ఒక మంచి సంబంధం గురించి వివరాలు పంపించారు. ఫోటోలో అమ్మాయి బాగుంది. జుత్తు మాత్రం అక్కడక్కడ ఎరుపుగా కనబడింది. లేటెస్ట్ ఫాషను ప్రకారం హైలైట్ చేయించుకున్నదో లేక తెల్లబడిన జుట్టుకు హెన్నా పెడితే రంగు మారిందో అర్థం కాలేదావిడకు.

సరే ఆ విషయం మళ్ళీ చూద్దామని పక్కకు పెట్టి ముందడుగు వేసింది. అమ్మాయి తరపువారికి ఆనందరావు వివరాలు నచ్చి పెళ్ళి చూపుల దాకా వచ్చింది వ్యవహారం. పిల్ల తండ్రి ఉద్యోగ రీత్యా బెంగుళూర్లో వున్నారు వాళ్ళు.

శనివారం తెల్లవారు ఝామునే బస్సెక్కి పదింటికల్లా ఇల్లు చేరాడు ఆనందరావు. అతడు హైదరాబాదు నుండి కర్నూలు వస్తే అమ్మాయి వాళ్ళు బెంగుళూరు నుండి కర్నూలు వచ్చారు. అమ్మాయి బెంగుళూర్లో బ్యూటీ పార్లర్ నడుపుతోందట. ఆ విషయం వాళ్ళు చెప్పకముందే అంటే దివ్యను చూడగానే ఊహించాడు ఆనందరావు. అంత దివ్యంగా అలంకరించుకున్నదా అమ్మాయి.



డా. తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం

పరిచయాలు, మర్యాదలు అయ్యాక ఆనంద రావు కోరిక గురించి దివ్య తల్లిదండ్రులకు చెప్పింది పరిమళ.

''దానికేం భాగ్యం మహారాజులాగా మాట్లాడ మనండి'' అంటూ పిల్లలిద్దర్నీ వరండాలోకి పంపారు.

''మనిద్దరికీ సంబంధించిన కొన్ని విషయాలు మీకు సూటిగా, దాపరికం లేకుండా చెప్పదల్చుకు న్నాను దివ్యా!'' అన్న ఆనందరావు వైపు ఆశ్చ ర్యంగా చూసింది దివ్య.

ఆశ్చర్యంతోబాటు ఆనందమూ కలిగిందా అమ్మాయికి.

'తను ఇతగాడికి నచ్చితేనే కద ఇతర విష యాలు మాట్లాడుతాడు' అనుకుంటూ!

''నాకు బి.పి.ఓ కంపెనీలో ఉద్యోగం అని తెలు సుకదా!

నా షిఫ్ట్ రాత్రి పూట వుంటుంది. వారానికి రెండురోజులు సెలవు. అంటే శని, ఆదివారాల్లో మాత్రమే మీతో ఆనందంగా గడిపి, సుఖపెట్టగలను. మిగతా అయిదు రోజులు మీరు అడ్జెస్ట్ చేసుకో వాలి'' గంభీరంగా అన్నాడు ఆనందరావు.

దివ్య కళ్ళు ఎర్రబడ్డాయి. పెదవులు వణికాయి. ''మీకు బుద్ధుండే మాట్లాడుతు న్నారా?'' అని ఛీత్కారంగా అనేసి ఛివాలున లోపలికి వెళ్ళి పోయింది.

పది నిముషాల్లో తల్లిదండ్రులతో కలిసి ఆ ఇంటి గుమ్మం దాటాడు ఆనంద రావు. 'తను పొరబాటుగా ఏమీ మాట్లాడ లేదే! ఉన్న విషయం దాచుకోకుండా ముందే చెబుతే ఏవో అవమానపరచినట్టు ఫీలయిపో యింది. పెద్దవాళ్ళూ ముఖాలు ముడుచుకుని తమని సాగనంపారు' అనుకుని మథనపడ్డాడు ఆనందరావు.

మొదటి సంబంధమే ఇలా బెడిసి కొట్టిందే మిటా అని పరిమళకూ దిగులుగానే వున్నా కొడు కుకు మాత్రం ధైర్యం చెప్పింది. ''నీకేం తక్కువరా కన్నా? పిల్లా అనక ముందే పదహారు వేలమంది వస్తారు కానీ ఈసారి మాట్లాడేటప్పుడు కాస్త జాగ్ర త్తగా మాట్లాడు'' అంది.

ఆనందరావు నిరుత్సాహంగా హైదరాబాదు దారి పట్టాడు. 'ఏమయినాగానీ నిజాయితీగా తన గురించి చెప్పి ఒప్పుకుంటేనే పెళ్ళాడేది' అనుకు న్నాడు మరొక్కసారి.

పదిహేను రోజుల్లో మరొక దివ్యమైన సంబంధం తీసుకు వచ్చాడు మధ్యవర్తి.

అమ్మాయి వాళ్ళది వరంగల్. ఫాషన్ డిజైనింగ్ చదివిందట. వరంగల్లులో బొటిక్ నడుపుతు న్నది. కోచింగు కూడా ఇస్తుందంట. ఫోటోలో చాలా సుకుమారంగా ఉన్నది. చదివిన చదువుకి తగినట్టే ఫాషనబుల్‌గానూ వుంది.

ఆనందరావుకు ఎక్కువగా నచ్చిన విషయం ఆ అమ్మాయి చదువు. అందరి ఆడవాళ్ళలాగ పెళ్ళయి నాలుగేళ్ళు గడిచి, సంసారంలోపడి, పిల్లలు పుట్టగానే గుమ్మం పట్టకుండా తయారుకా కుండా ఎప్పటికీ ఇలాగే నాజూకుగా సుకుమారంగా వుంటుందని సంబరపడ్డాడు.

ఈసారి చాలా జాగ్రత్తగా ఆచి తూచి మాట్లా డాలి అనుకున్నాడు ఆనందరావు మనసులోనే.

తల్లి పరిమళ, తండ్రి విశ్వేశ్వరరావు హైదరాబా దుకు శుక్రవారం నాడు వచ్చారు. పోయినసారి శని వారం చూపులు కలిసి రాలేదని ఈసారి ఆదివారం నాడు వరంగల్ బయల్దేరి వెళ్ళారు.

ఫోటోలో వున్నట్టే సన్నజాజి మొగ్గలా వుంది లతిక. పేరుకు తగ్గట్టే వుంది అని సంతోషపడింది పరిమళ.

పరిచయాలు, మర్యాదలు మామూలుగానే జరిగాక అబ్బాయి కోరిక ప్రకారం అతనికి తన వర్క్‌షాప్ చూపించమని ఇద్దర్నీ మేడమీదకి పంపించారు లతిక అమ్మా నాన్నలు.

లతిక డిజైన్ చేసిన చుడీదార్లు, కుర్తాలు, చీరెలు చూసి అబ్బురపడిపోయాడు ఆనందరావు.

''ఫాషన్ డిజైనింగ్ అంటే ఏవో పిచ్చి కాంబినేషన్లతో దుస్తులు కుట్టిపారేస్తారనుకున్నాను గానీ ఇంత సృజనాత్మకత వుంటుందని ఇప్పుడే తెలిసింది'' అంటూ మనస్ఫూర్తిగా మెచ్చుకున్నాడు.

''మీరు మగవారికి కూడా ఫ్యాషన్లు నేర్పిం చేస్తున్నారు'' అన్నాడు మగవారి బట్టలు చూసి.

''మీరేదో మాట్లాడాలన్నార్ట'' అసలు విష యానికొచ్చింది లతిక.

''మరేం లేదు. నా ఆఫీసు పనివేళలు రాత్రి పూట వుంటాయి. ఆ అయిదు రోజులు మీరు రాత్రిపూట ఏ వ్యాపారం అయినా చేసుకోండి. నాకు అభ్యంతరం లేదు. పగలు నేను ఇంట్లో వుంటాను గనుక..'' అంటూ ఎలా పూర్తి చేయాలో తెలియక ఆగిపోయాడు ఆనందరావు.


మరు నిముషంలో అతని చెంప ఛెళ్ళుమంది. అంత సుకుమారమైన చేతిలో ఎంత బలముం టుందో అనుభవంలోకి వచ్చిన ఆనందరావుకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

తను మాట్లాడిన దానిలో తప్పేమిటో అర్థం కాకముందే లతిక తల్లీతండ్రీ వీళ్ళ ముగ్గుర్నీ బయటకు సాగనంపారు.

ఆనందరావుకు దిక్కుతోచడం లేదు. 'తన నిజాయితీని, నిఖార్స

## హాట్ హాట్ శ్రియ!

**ఇలా హాలీవుడ్‌లోకి అలా అడుగుపెట్టిందో లేదో అలా ఆ లక్షణాలు బాగానే వచ్చేసినట్టున్నాయి శ్రియకి. 'మాగ్జిమ్' అనే ఫారిన్ మాగజైన్ తాజా సంచిక కవర్ పేజీపై బికినీతో దర్శనమిచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచింది శ్రియ. ఓ వైపు తనకు వెయిట్ వున్న పాత్రలయితేనే చేస్తా నని తెలుగు, తమిళ నిర్మాతలతో కచ్చితంగా చెప్పేస్తోన్న శ్రియ ఇలా హాట్‌హాట్ పోజుల్లో దర్శనమివ్వడం అంతుబ ట్టకుండా వుందిట. ఆమధ్య సోహా అలీ ఖాన్ కూడా ఈ పత్రిక కోసం హాటెస్ట్ ఫోటో సెషన్ చేసి సంచలనం సృష్టించింది. ఇప్పుడు శ్రియ.**



యిన ప్రకృతినీ ఎవరూ అర్థం చేసుకోరేంటి? తనతో జీవితం పంచుకోబోయే అమ్మాయికి కాల్ సెంటర్లో పనిచేసే మొగుడితో జీవితం ఎలా వుంటుందో తెలియాలి కదా! మరోసారి పెళ్ళిచూపులకంటూ వెడితే ఎలాంటి నసగడాలు, శషబిషలు లేకుండా వున్నమాట చెప్పేయడమే.. ఏమనుకున్నా సరే..'

ఈ మూడో చూపుల సంబంధం ఇంటర్నెట్ ద్వారా దొరికింది. అమ్మాయి పేరు గంగాభవాని. పెద్దగా చదువుకోలేదు. పద్ధతిగా పెరిగింది. అమ్మాయి బాగానే వుంది. ఆమెకంటే తను అన్నివిధాలా అధికుడినన్న ఆత్మవిశ్వాసం కాస్త ధైర్యాన్నిచ్చింది ఆనందరావుకు.

ముందు అమ్మాయితో మాట్లాడిన తరువాతే అతిథి మర్యాదలు, మన్ననలు అని చెప్పేసాడు ముందే. 'తమకందరికీ దండగ టిఫిను పెట్టామన్న బాధ వాళ్ళకెందుకు' పెద్దవాళ్ళు వీళ్ళిద్దరినీ హాల్లో వదలి లోపలికి వెళ్ళారు. వాళ్ళకు తమ మాటలు వినబడకూడదని గంగా భవాని దగ్గరగా వచ్చి కూర్చున్నాడు ఆనందరావు.

గొంతు సవరించుకుని తిన్నగా విషయంలోకి వచ్చాడు.

''నా ఉద్యోగం బి.పి.ఒ. కంపెనీలో. వారానికి అయిదు రోజులు రాత్రిపూట పనిచేస్తాను. ఆరోజుల్లో పగటి పూట మాత్రమే సరదాలు. సంసారం! శనాదివారాలు మొత్తం ఖాళీగానే వుంటాను గనుక మన ఇష్టప్రకారం వుండొచ్చు..మరి మీకు..'' అంటూ ఇంకా ఏదో చెప్పాలనుకుంటుండగానే ''ఛీ'' అన్న శబ్దం వినిపించింది. మరుక్షణం గంగాభవాని కనబడలేదు. వెక్కిళ్ళు వినిపించాయంతే!

'ఇదేమిటీ ఇలా ఛీ కొట్టింది అమ్మాయి' అనుకొని దిగాలుగా కూర్చుండి పోయాడు ఆనందరావు.

పరిమళ, విశ్వేశ్వరరావు వచ్చి అతన్ని రెక్కపట్టి లేవదీసుకెళ్ళారు. టిఫిన్ తిని వెళ్ళమని మర్యాదకైనా అడగలేదు గంగా భవాని అమ్మా నాన్నా. పైగా గుర్రుగా చూస్తున్నారు, ఆనందరావువైపు.

''ఇహ నీకు సంబంధాలు చూడ్డం నా వల్ల కాదురా!'' అంటూ చేతులెత్తేసింది పరిమళ. ఆనందరావుని కూడా నిస్పృహ ఆవహించింది.

తన అప్రోచ్‌లో ఏదో తప్పు వున్నదని అనిపిస్తోంది అతనికి. ప్రస్తుతానికి పెళ్ళి సంగతి పక్కన పెట్టేసాడు. వారానికోసారి బ్యూటీ పార్లర్‌కి వెళ్ళాల్సిన అవసరం తప్పింది. డబ్బా మిగిలింది.



కాలం బరువుగా కదులుతోంది. నెలకోసారి కూడా ఇంటికి వెళ్ళడం మానేసాడు ఆనందరావు.

కొడుకు మనసుకయిన గాయానికి మందెలా వేయాలా అని ఆలోచిస్తోంది పరిమళ.

ఇంకో సంబంధమంటూ వస్తే అతగాడికి అమ్మాయితో మాట్లాడే అవకాశం ఇవ్వకూడదని గట్టిగా నిశ్చయించుకుంది ఆవిడ.

అనుకోకుండా ఒక స్నేహితుడి ద్వారా ఊర్మిళ పరిచయమైంది ఆనందరావుకు.

ఆమె కూడా బి.పి.ఒ. కంపెనీలోనే పనిచేస్తోంది. అదీ హైదరాబాదులోనే. పనివేళలు కూడా ఆనందరావుకున్నట్టే రాత్రి ఎనిమిది నుండి తెల్లవారే వరకూనట.

మరో రెండు మూడుసార్లు ఆ స్నేహితుడి ఇంట్లోనే వారు కలుసుకోవడం కాకతాళీయం మాత్రం కాదు. ఆనందరావు మిత్రుడు శేషగిరి ఊర్మిళ తల్లిదండ్రులకు వీళ్ళ విషయం చెప్పి వారి ఆలోచన, అంగీకారంతోనే తన ఇంట్లో వాళ్ళు కలుసుకునే ఏర్పాటు చేసాడు.

ఆనందారావుకు ఊర్మిళ చాలా నచ్చేసింది. తాను చూసిన దివ్య, లతిక, గంగాభవానీ అందరూ ఊర్మిళ ముందు దిగదుడుపే అనుకున్నాడు.

''మీకిష్టమైతే మనం పెళ్ళి చేసుకుందాం'' అన్నాడు ఒకరోజు తెగించి.

ఆ అమ్మాయితో వారంలో అయిదు రోజులు తను రాత్రిపూట ఇంట్లో వుండడని చెప్పాల్సిన అవసరం లేనందుకు ఆనందరావు ఆనందపడ్డాడు.

''అయితే ఒక షరతు'' అన్నది ఊర్మిళ.

ఆనందరావు ఉలిక్కిపడ్డాడు. ''ఏమిటది?'' నీరసంగా అడిగాడు. ఈ సంబంధం కూడా తప్పిపోతుందా అనుకుంటూ.

''నేను ఉద్యోగం మానేస్తాను. అలా అయితేనే మన పెళ్ళి జరుగుతుంది'' అంది ఊర్మిళ తీయగా.

ఆనందరావు నిర్ఘాంతపోయి చూసాడు.

''నిజంగా మాట్లాడుతోందా? తమాషా చేస్తోందా?'' అన్నట్టు.

''మరి వారంలో అయిదు రోజులు రాత్రిపూట నేను ఉద్యోగానికి వెడితే మీరు.... మీకు'' అంటూ ఏం చెప్పాలో ఎలా చెప్పాలో తెలియక తడబడ్డాడు.

''నాకేం ఇబ్బంది లేదు. రాత్రి ఎనిమిదింటికి పడుకుని పొద్దున్న ఎనిమిదింటి దాకా నిద్రపోవాలని నా చిరకాల కోరిక. అంటే ఈ ఉద్యోగంలో చేరిన మొదటిరోజు నుండి ఈ మూడేళ్ళుగా కంటున్న కల. మీకు నైట్‌షిఫ్ట్ పని గనుక నేను నిద్రాభంగం లేకుండా పడుకోవచ్చు కదా! అంచేత నా కల నెరవేరినట్టే! శని, ఆదివారాలు పూర్తిగా నిద్రలేకపోయినా నాకు మరేం ఫరవాలేదు'' అంది చిలిపిగా నవ్వుతూ.

ఆనందరావు పెళ్ళికొడుకయ్యాడు. ఊర్మిళ తనివితీరా నిద్రపోతోంది వారంలో అయిదు రోజులు!

☆

## స్కర్టు గోల

**ఇటీవల 'సింగ్ ఈజ్ కింగ్' అనే సినిమా కోసం ఈజిప్టులోని పిరమిడ్‌ల దగ్గర కత్రినా-అక్షయ్ కుమార్‌లతో షూటింగ్ చేసారు. సడన్‌గా అక్కడికి పోలీసులు వచ్చి షూటింగ్ ఆపేయాలంటూ ఆర్డర్ వేసారట. కారణం ఏంటయ్యా అంటే- కత్రినా ధరించిన అతి పొట్టి స్కర్టుట. పబ్లిక్ ప్లేసులలో అలాంటి దుస్తులతో కనిపించడం ఈజిప్టులో నిషిద్ధంట. అందునా పిరమిడ్‌ల దగ్గర అంటే ఇంకేమైనా వుందా? అయితే ఆ చిత్రం దర్శకుడు అనీస్ బాజ్మి తనకి తెలిసిన ఫ్రెండ్స్‌తో ఆ సమస్యని పరిష్కరించుకుని షూటింగ్ కానిచ్చుకున్నాట్ట.**